---

## అతనిబో పొగడేము అతని శరణంటిమి

అతనిబో పొగడేము అతని శరణంటిమి అతడే సర్వజీవుల అంతర్యామి ||పల్లవి||

పెక్కు బ్రహ్మాండ కోట్లు పెక్కు బ్రహ్మ కోట్లు పెక్కు రుద్రకోట్లును పెక్కుయింద్రులు

వొక్కొక్క రోమకూ పాల నొగి నించుకుండునట్టి వొక్కడే విష్ణుడు వీడే వున్నతోన్నతుడు ||అత||

అనంత సూర్యచంద్రులు అనంత వాయువులును అనంత నక్షత్రము లనంతమేరువులు

కొనలుసాగీ నన్నిటి కూటువ గూడుకొన్నట్టి అనంతు డొక్కడే మించీ నాదిమూరితి ||అత||

అసంఖ్యమహిమలను అసంఖ్యమాయలు అసంఖ్యశక్తులు వరాలసంఖ్యములు

పొసగనిన్నిటి దానే పుట్టించి రక్షించినట్టి అసంఖ్యాతుడు శ్రీవేంకటేశుడు ||అత||

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla